సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణానాయక్

50 కిలోమీటర్ల లోపు టోల్‌గేట్ రుసుము ఎత్తేయాలి : బీఆర్ఎస్

గరిడేపల్లి, మార్చి 25 : 50కిలోమీటర్ల లోపు టోల్‌గేట్ పరిధిలో ప్రయాణం చేసేవారికి రుసుమును ఎత్తివేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంఎస్ భవన్‌లో టోల్‌గేట్ అంశంపై అఖిలపక్ష నాయకులతో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీల నాయకులు 50కిలోమీటర్ల వరకు టోల్‌గేట్ రుసుమును ఎత్తివేయాలని అధికారులు, ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు. ఈనెల 27న అఖిలపక్షం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు త్రిపురం అంజన్‌రెడ్డి, షేక్ యాకూబ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, పెండెం ముత్యాలు, త్రిపురం సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పెండెం వీరయ్య గౌడ్, జనిగల శ్రీనివాస్‌గౌడ్, చిత్తలూరు సోమయ్యగౌడ్, దోసపాటి భిక్షం, అంజి, కీసర నాగయ్య, గెల్లి సతీశ్, నరసింహారావు, గుండు సైదులు తదితరులున్నారు.

సింగారం తండాలో ఎండిన పొలంలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ నిరసన

తుంగతుర్తి, మార్చి 25 : మండలంలోని సింగారం తండా గ్రామాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పైలట్ గ్రామంగా గుర్తించి రెండు నెలలు అవుతున్నా.. ఒక్క రేషన్ కార్డు కూడా ఇంత వరకు ఇవ్వలేదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ ప్రజలతో కలిసి తండాలో ఎండిపోయిన పొలాలను పరిశీలించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇది కాలం తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన కరువు అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మహిళలకు, వృద్ధులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా ప్రభుత్వం అమలు చేయలేక పోయిందని మండిపడ్డారు.

సమస్యల గురించి ప్రశ్నించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం ప్రభుత్వ చేతగానితనమని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పద్మ శంకర్‌నాయక్, స్థానిక నాయకులు చెన్ను నాయక్, నాగు నాయక్, రమేశ్ నాయక్, గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పద్యాల పోటీలో సత్తాచాటిన జగన్మోహన్‌రావుకు సన్మానం

జగన్మోహన్‌రావును అభినందిస్తున్న నాయకులు

కోదాడటౌన్, మార్చి 25 : ఇటీవల కోదాడలో జరిగిన విశ్రాంత ఉపాధ్యాయుల రాష్ట్రస్థాయి క్రీడా, సాహిత్య, సాంస్కృతిక పోటీల్లో పద్యాల విభాగంలో ప్రథమ స్థానం పొందిన పౌరాణిక రంగస్థల నటుడు, రిటైర్డ్ టీచర్స్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొట్ట జగన్మోహన్‌రావును శ్రీమన్నారాయణ కాలనీ రచ్చబండ సభ్యులు మంగళవారం అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో బొడ్డు వీరయ్య, మట్టపల్లిరావు, కస్తూరి రాములు, కేతిరెడ్డి రామిరెడ్డి, బెల్లంకొండ గోవర్ధన్, రామినేని సత్యనారాయణ, చామర్తి, బ్రహ్మం, గంగిరెడ్డి వెంకట్‌రెడ్డి, డొర్నిస్, నక్క చంద్రం, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

జాతరలో దుకాణాల నిర్వహణకు వేలం

వేలం నిర్వహిస్తున్న అధికారులు

చివ్వెంల, మార్చి 25 : మండల పరిధిలోని పులితండాలో ఏప్రిల్ 10, 11 తేదీల్లో రెండ్రోజుల పాటు జరుగనున్న ఛాంపూలాల్ జాతరలో వివిధ రకాల దుకాణాల నిర్వహణకు హక్కుదారుల వేలాన్ని మంగళవారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. తలనీలాల సేకరణకు గానూ ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరుకు చెందిన జగన్నాథం కాటయ్య రూ.28 వేలకు దక్కించుకున్నారు. కొబ్బరి కాయలు విక్రయానికి గానూ జాన్‌పహాడ్‌కు చెందిన బానోతు సురేశ్ రూ.31 వేలకు దక్కించుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి ప్రవంతి తెలిపారు. మిఠాయిలు, వరి పేలాలు విక్రయ హక్కు కోసం సరైన వేలం రాకపోవడంతో వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. దీన్ని ఈనెల 28కి వాయిదా వేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి రాజశేఖర్‌రావు, ఎంపీఓ దయాకర్, పంచాయతీ కార్యదర్శులు గ్రీష్మ, అరవింద్, సైదులు, విక్రమ్ పాల్గొన్నారు.

మీ సేవ కేంద్రం తనిఖీ

మీ సేవ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఆర్‌ఐ సుజిత్‌రెడ్డి

తిరుమలగిరి, మార్చి 25 : మండల కేంద్రంలోని మీ సేవ కేంద్రాన్ని ఆర్‌ఐ సుజిత్‌రెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మీ సేవ పనితీరును, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకే రుసుము వసూలు చేయాలని సిబ్బందికి సూచించారు. ధరలు వసూలు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి

పెన్‌పహాడ్, మార్చి 25 : పెన్‌పహాడ్ మండలం పొట్లపహాడ్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు యడవెల్లి లక్ష్మారెడ్డి(58) కొంత కాలంగా కామెర్ల వ్యాధితో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. ఉపాధ్యాయుల సమాఖ్య సంఘం కమిటీ అధ్యక్షుడు యగ్గడి శ్రీనివాస్, కమిటీ సభ్యులు హాజరై నివాళులర్పించారు.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

రాంప్రసాద్(ఫైల్)

ఆత్మకూర్.ఎస్, మార్చి 25 : మండల పరిధిలోని గట్టికల్లు గ్రామానికి చెందిన వ్యక్తి సోమవారం రాత్రి హైదరాబాద్‌లో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రాంప్రసాద్(35) పదేండ్ల క్రితం బతుకుదెరువు కోసం హైదరాబాద్ వెళ్లాడు. అక్కడ మౌలాలిలో భార్యాపిల్లలతో కలిసి కార్పెంటర్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే గత కొద్ది రోజులుగా ఆర్థిక ఇబ్బందులతో కుటుంబంలో వివాదాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సోమవారం రాత్రి కూడా ఇంట్లో చిన్న గొడవ జరుగడంతో మనస్తాపానికి గురైన రాంప్రసాద్.. రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

ప్రమాదంలో నుజ్జయిన కారు

అనంతగిరి, మార్చి 25 : అనంతగిరి మండల పరిధిలోని శాంతినగర్ వద్ద మంగళవారం రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మేళ్లచెర్వు మండలం వేపలసింగారం గ్రామానికి చెందిన సోము కృష్ణారెడ్డి (42), పద్మ(50), బ్రహ్మారెడ్డి, ఉపేందర్ రెడ్డి నలుగురు ఇన్నోవా వాహనంలో వ్యక్తిగత పని నిమిత్తం ఖమ్మం వెళ్లి తిరుగు ప్రయాణంలో కోదాడ వైపునకు వస్తున్నారు. శాంతినగర్ వద్దకు రాగానే జాతీయ రహదారిపై రోడ్డు మధ్యలో మొక్కలకు నీళ్లు పోస్తున్న వాటర్ ట్యాంకర్‌ను ఇన్నోవా వాహనం వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కృష్ణారెడ్డి, పద్మ అక్కడికక్కడే మృతి చెందగా, ఇద్దరికి గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం కోదాడ దవాఖానకు తరలించారు.

సీఎం సభకు ముమ్మర ఏర్పాట్లు

• కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ఎస్పీ నరసింహతో కలిసి సీఎం సభాస్థలిని పరిశీలిస్తున్న కలెక్టర్ నందలాల్ పవార్

హుజూర్‌నగర్, మార్చి 25 : ఉగాది పండుగ రోజు హుజూర్‌నగర్ పట్టణంలో సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమ ప్రారంభ సభకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. పట్టణంలో ఈ నెల 30న జరుగనున్న సీఎం సభ ఏర్పాట్లను మంగళవారం ఎస్పీ నరసింహతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా హెలిప్యాడ్ వద్ద విద్యుత్ సరఫరా నిలిపివేయాలని, హెలిప్యాడ్ నంచి సభావేదిక వరకు అప్రోచ్ రోడ్డును గకుండా చర్య లు తీసుకోవాలన్నారు. అ నంతరం ఆర్డీఓ కార్యాలయంలో సీఎం పర్యటన ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. వేసవి నేపథ్యంలో ప్రజలకు మంచి నీరు, మజ్జిగ అందించాలని సూచించారు. ఆ యా కార్య క్రమాల్లో ఆర్డీఓలు శ్రీనివాసులు, సూర్యనారాయణ, తాసీల్దార్లు నాగార్జునరెడ్డి, కమలాకర్, మంగ, జ్యోతి, కవిత, సైదులు, సురేందర్‌రెడ్డి, మన్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

ర్యాలీని ప్రారంభిస్తున్న అడిషనల్ కలెక్టర్ రాంబాబు

అర్వపల్లి, మార్చి 25 : ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని అడిషనల్ కలెక్టర్ రాంబాబు అన్నారు. మండల పరిధిలోని తిమ్మాపురం జడ్పీహెచ్ ఎస్‌లో ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన 2.0 వాటర్ షెడ్ పథకాన్ని మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా వాటర్ షెడ్ పథకం వల్ల కలిగే ఉపయోగాల గురించి గ్రామస్తులకు వివరించారు. ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ అప్పారావు, జిల్లా ప్రాజెక్టు అధికారి వినయ్ భార్గవ్, ఎంపీడీఓ గోపి, ఎంఈఓ బాలూనాయక్, ఏపీఎం మల్లేశ్, ఏపీఓ ఉపేందర్, హెచ్ఎం ప్రభాకర్, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

శ్రీకాంత్ ఆటాపాటకు ప్రశంసాపత్రం

తిరుమలగిరి : మండల పరిధిలోని గుండెపురి గ్రామానికి చెందిన సాంస్కృతిక సారథి జిల్లా టీమ్ లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ వాటర్ షెడ్ యాత్రలో భాగంగా భూగర్భ జలాలు పెంచాలని ప్రజలకు తన ఆటాపాటతో అవగాహన కల్పించాడు. ఇందుకు గానూ అదనపు కలెక్టర్ రాంబాబు చేతుల మీదుగా మంగళవారం జిల్లా కేంద్రంలో ప్రశంసాపత్రం అందుకున్నట్లు ఆయన తెలిపాడు.

మాజీ సర్పంచ్ హత్య కేసులో మరో 15మంది అరెస్టు

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న సీఐ శ్రీను

సూర్యాపేటటౌన్/నూతనకల్, మార్చి 25 : నూతనకల్ మండలం మిర్యాల గ్రామంలో ఈ నెల 17న హత్యకు గురైన మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య కేసులో మరో 15మంది నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తుంగతుర్తి సీఐ శ్రీను తెలిపారు. సూర్యాపేట సబ్ డివిజన్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన నిందితుల వివరాలు వెల్లడించారు. తప్పించుకొని తిరుగుతున్న వీరిని నమ్మదగిన సమాచారం మేరకు ఎర్రపహాడ్ గ్రామం అడ్డరోడ్డు వద్ద నూతనకల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అరెస్టు అయిన వారిలో అనంతుల నాగరాజు, మోసంగి భరత్, పెద్దింటి గంగమల్లు, చెలగల సంతోశ్, కనకటి సతీశ్, పెద్దింటి నాగయ్య, వీరమళ్ల మల్లయ్య, కట్ల వెంకన్న, వర్ధెల్లి మహేశ్, మోసంగి రాకేశ్, తారాజుల సైదులు, అనంతుల శ్రీధర్, పెద్దింటి మహేశ్, ఉప్పల వెంకన్న, పెద్దింటి లింగస్వామి ఉన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం

తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

హుజూర్‌నగర్ రూరల్, మార్చి 25 : మండల పరిధిలోని గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాటం చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నాగారపు పాండు అన్నారు. మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయం ఎదుట ఈ మేరకు ధర్నా నిర్వహించి డీటీ నాగేంద్రకు వినతి పత్రం అందించారు. ఈనెల 10 నుంచి 22 వరకు సీపీఎం ప్రజా పోరు బాటలో భాగంగా వివిధ సమస్యలపై అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పల్లె వెంకట్‌రెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టిపు సైదులు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, మండల కమిటీ సభ్యుడు తంగెళ్ల వెంకట చంద్ర, నూకల లక్ష్మీనరసింహ, కొప్పుల నాగమ్మ తదితరులున్నారు.

రాయినిగూడెం వాసికి డాక్టరేట్

డాక్టరేట్ అందుకుంటున్న పూర్ణచందర్‌రావు

గరిడేపల్లి, మార్చి 25 : మండలంలోని రాయినిగూడెం గ్రామానికి చెందిన గుండు పూర్ణచందర్‌రావుకు ఓయూ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. కంప్యూటర్ సైన్స్ డిపార్ట్‌మెంట్ ఐటీ విభాగంలో డాక్టర్ వీబీ నరసింహ పర్యవేక్షణలో యూన్ ఎఫెక్టివ్ మెకానిజం ఫర్ ఫేక్ న్యూస్ డిటెక్షన్ అనే అంశంపైన పరిశోధన పూర్తి చేసినందుకు గానూ యూనివర్సిటీ గెజిట్ ద్వారా డాక్టరేట్‌ను పొందినట్లు పూర్ణచందర్ తెలిపారు. ఈయన మాజీ సర్పంచ్ గుండు గురవయ్య–గురవమ్మ దంపతుల కుమారుడు. ఈ సందర్భంగా గ్రామస్తులు, కుటుంబ సభ్యులు పూర్ణచందర్‌రావును అభినందించారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ అజయ్‌కుమార్



మాట్లాడుతున్న ఎస్ఐ అజయ్‌కుమార్

నడిగూడెం, మార్చి 25 : సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ అజయ్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని కరివిరాలలో గల మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు మంగళవారం సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆడపిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి, ఏఎస్ఐ ముత్తయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అరవిందో వారోత్సవాలను విజయవంతం చేయాలి : సుధాకర్‌రెడ్డి

గరిడేపల్లి, మార్చి 25 : ఏప్రిల్ 1 నుంచి 4 వరకు మండలంలోని గడ్డిపల్లిలో జరిగే అరవిందో ధ్యాన మందిర 53వ వారోత్సవాలను విజయవంతం చేయాలని కమిటీ ముఖ్య నిర్వాహకుడు ఘంటా సుధాకర్‌రెడ్డి, సుందరి నాగేశ్వరరావు అన్నారు. గ్రామంలో మంగళవారం 7 గ్రామాల పెద్దలతో ఈ మేరకు సమావేశం నిర్వహించారు. మేకల శోభన్‌బాబు, రామినేని వెంకటేశ్వర్లు, శానం వీరభద్రయ్య, బచ్చు కృష్ణయ్య, పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి : బీఆర్ఎస్

పాలకవీడు, మార్చి 25 : ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అంజిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని హైదరాబాద్‌లోని కోఠిలో డీఎంహెచ్ఓ ఎదుట ఆందోళన చేపట్టిన ఆశ వర్కర్లపై ప్రభుత్వం లాఠీచార్జి చేయించడం అమానుష చర్య అని ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, రూ.18 వేల వేతనం అందించాలని కోరారు.

హత్య కేసులో ముగ్గురికి జీవిత ఖైదు

చిలుకూరు, మార్చి 25 : చిలుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో జిల్లా ఎస్సీ, ఎస్టీ స్పెషల్ సెషన్స్ కోర్టు ముగ్గురికి జీవిత ఖైదు విధించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని రామారం గ్రామానికి చెందిన కుక్కల గోపి (ఎస్సీ)ని ఆరేండ్ల క్రితం అదే గ్రామానికి చెందిన షేక్ దస్తగిరి, కస్తాల వెంకటరత్నం.. కుక్కల రేణుక సహకారంతో ట్రాక్టర్‌తో గుద్ది హత్య చేశారు. మృతుడి తల్లి పుష్పమ్మ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం 19వతేదీ 2019లో హత్య, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మృతుడి భార్యతో దస్తగిరికి పరిచయం ఉండి పథకం ప్రకారమే ట్రాక్టర్‌తో తొక్కించి చంపినట్లు విచారణలో తేలింది. దీంతో మొత్తం నలుగురిపై కేసు నమోదు చేసి సరైన అభియోగ పత్రాలను దాఖలు చేయడంతో కోర్టు ముగ్గురికి జీవిత ఖైదు శిక్ష పడేలా మంగళవారం తీర్పు ఇచ్చింది. కేసు దర్యాప్తులో చురుగ్గా వ్యవహరించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ నరసింహ అభినందించారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

మునగాల, మార్చి 25 : అక్రమంగా తరలిస్తున్న 35 క్వింటాల పీడీఎస్ బియ్యాన్ని మంగళవారం పట్టుకున్నట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మండలంలోని మొద్దులచెరువు స్టేజీ వద్ద ఉదయం 6 గంటలకు వాహనాలు తనిఖీ చేస్తుండగా అశోక్ లీలాండ్ వాహనంలో 35 క్వింటాల పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. డ్రైవర్ ఆకుల మహిపాల్‌ను విచారించగా తమ్మరబండ పాలెం గ్రామానికి చెందిన రాయపుడి జానకిరాములు ఈ బియ్యాన్ని సిద్దిపేటకు చెందిన సంజయ్ అనే వ్యక్తికి పంపిస్తున్నట్లు తెలిపాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

ధర్మభిక్షం 14వ వర్ధంతిని విజయవంతం చేయాలి : వెంకటేశ్వర్లు

సూర్యాపేటటౌన్, మార్చి 25 : పట్టణంలోని ధర్మభిక్షం విగ్రహం వద్ద నేడు నిర్వహించనున్న బొమ్మకంటి ధర్మభిక్షం 14వ వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం స్థానిక ధర్మభిక్షం భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు అనంతుల మల్లీశ్వరి, బొమ్మగాని శ్రీనివాస్, నిమ్మల ప్రభాకర్, దేశగాని హేమలత, అయితగాని కామేశ్ తదితరులున్నారు.

డాక్టర్ రామకృష్ణారెడ్డి లేని లోటు తీరనిది : పట్టాభి రెడ్డి

కోదాడ, మార్చి 25 : పేదల వైద్యుడిగా పేరొందిన డాక్టర్ రామకృష్ణారెడ్డి మృతి కోదాడ ప్రజలకు తీరని లోటు అని పబ్లిక్ క్లబ్ అధ్యక్షుడు పట్టాభిరెడ్డి, కార్యదర్శి బొల్లు రాంబాబు అన్నారు. ఇటీవల మృతిచెందిన డాక్టర్ రామకృష్ణారెడ్డి సంతాప సభను మంగళవారం పట్టణ పబ్లిక్ క్లబ్‌లో నిర్వహించారు. వేనేపల్లి సత్యనారాయణ, క్లబ్ ఈసీ మెంబర్ కారుమంచి సత్యనారాయణ, వారి కుమారుడు శ్రీనివాసరెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అజాగ్రత్త వల్లే రోడ్డు ప్రమాదాలు : ఎస్పీ

జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్స్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ కె.నరసింహ

సూర్యాపేటటౌన్, మార్చి 25 : అజాగ్రత్త వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రయాణ సమయంలో ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ కె.నరసింహ అన్నారు. సూర్యాపేట రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎన్‌హెచ్65, ఖమ్మం జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్స్‌ను మంగళవారం ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ నిర్వహిస్తూ నిబంధనలను అతిక్రమించే వాహనదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. జాతీయ రహదారి వెంట గ్రామాల ప్రజలు, వ్యవసాయ పనులకు వెళ్లేవారు జాగ్రత్త వహించాలని సూచించారు. మద్యం మత్తులో వాహనాలు నడపొద్దని, బైక్ నడిపేటప్పుడు హెల్మట్ ధరించాలని, ప్యాసింజర్ వాహనాలపై పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం, అధిక లోడుతో వాహనాలు నడుపడం ప్రమాదకరమన్నారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, నిబంధనలు పాటించాలని కోరారు. ఎస్పీ వెంట సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్ఐ బాలూనాయక్, సిబ్బంది ఉన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నాను విజయవంతం చేయాలి : సీపీఎం

మునగాలలో మాట్లాడుతున్న శ్రీరాములు

మునగాల, మార్చి 25 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా నేటికీ ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని, ఇందుకు నిరసనగా సీపీఎం ఆధ్వర్యంలో నేడు కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంత చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు కోరారు. మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో మంగళవారం ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలను పక్కకుపెట్టి కల్లిబొల్లి మాటలతో ప్రజలను మోసం చేయడం రాష్ట్ర ప్రభుత్వ దివాలాకోరు తనానికి నిదర్శనమని విమర్శించారు. మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చందా చంద్రయ్య, వెంకట్రాధ్రి, స్వరాజ్యం పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నేటి కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ కోరారు. మండల పరిధిలోని లింగాల గ్రామంలో మంగళవారం నిర్వహించిన సంఘం ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రణపంగు బుచ్చిరాములు, లొడంగి మధు, దుర్గయ్య, సుజాత, కోటయ్య పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి : మల్లు నాగార్జున్‌రెడ్డి

సూర్యాపేటటౌన్, మార్చి 25 : ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు ఎన్నికల హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఎండిపోయిన పంటలకు ఎకరాకు రూ. 30వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, సమస్యను పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శించారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి : శంకర్

భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

నాగారం, మార్చి 25 : భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ 94వ వర్ధంతి వారోత్సవాల సందర్భంగా మండలంలోని డి.కొత్తపల్లి గ్రామంలో మంగళవారం వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ మాట్లాడుతూ వారి పోరాట స్ఫూర్తితో దేశంలో యువత విద్య, వైద్యం, ఉపాధి కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, మాజీ సర్పంచ్ యారాల సుధాకర్‌రెడ్డి, సంపెట కృష్ణమూర్తి, గ్రామ కార్యదర్శి దంతోలు ధనుంజయ పాల్గొన్నారు.

మంచ్యాతండాలో ఉపాధి హామీ పనులు చేయించాలి

వినతి పత్రం అందిస్తున్న మంచ్యాతండా గ్రామస్తులు

మఠంపల్లి, మార్చి 25 : మంచ్యాతండాలో ఉపాధి హామీ పనులు చేయించాలని కోరుతూ తండా వాసులు మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ పనుల్లో నిర్లక్ష్యం చేస్తున్నారని, నిధులు దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కూలీలకు నిబంధనలకు అనుగుణంగా పని కల్పించేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.

పొనుగోడు సహకార సంఘంలో మహాజన సభ



సమావేశంలో పాల్గొన్న సొసైటీ సభ్యులు

గరిడేపల్లి, మార్చి 25 : మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మంగళవారం మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీకి సంబంధించి ఆర్థిక లావాదేవీలపై చర్చించారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి కోఆపరేటివ్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ జె.కమల, నేరేడుచర్ల బ్రాంచ్ మేనేజర్ సతీశ్, సంఘం సెక్రటరి ఉపేందర్